


ఈ రోజు కూడా హోటల్ భోజనం చూసిన తర్వాత వచ్చే వెల నుంచి వంట చేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకొన్నాను. ఎంత మంచి బ్రాహ్మణుడైనా జీవితంలో ఏనుగు తల కాయంత మాంసం తిని ఉంటాడట.

ఆ మాట నిజమో, అబద్ధమో తెలియదుగాని, నేను మాత్రం ఈ హోటల్లో, చీమలు, చిమటలు వగైరా రూపేణా ఇప్పటికే ఆ కోటా పూర్తిచేసి ఉంటాను.

ప్రతి నెలా ఈ హోటల్ వాడి యెదాన గొట్టే డబ్బుతో. ఇంట్లో పంచ భక్ష్య పరమాన్నాలు వండుకోవచ్చు! పోనీ ఇంకో హోటల్‌కు పోదామంటే ఈ మహా పట్టణంలో ఇదే గొప్పదట!

హఠాత్తుగా కుక్క మొరగడంతో ఉలిక్కిపడ్డాను. నా ఆలోచనల్లోపడి దారిలో కుక్కకాలు తొక్కినట్లున్నాను. నయమే! కరవలేదు! అదే. మా వీధిలోవుండే జానీ అవుతే కండలూడి వచ్చేటట్లు పీకేది!

జానీ. మా వీధిలో వున్న రౌడీ వీరాస్వామి కుక్క. రోజంతా. దాన్ని అకారణంగా గొడ్డును బాదినట్లు బాది. బుద్ధి పుట్టినప్పుడు ముద్దు చేస్తాడు ఆ కాస్తకే అది పొంగిపోయి వాడి చుట్టూ తిరుగుతుంది. నాలుగేళ్ళక్రితం ఆత్మహత్య చేసుకొన్న వీరాస్వామి పెళ్ళామే జానీగా పుట్టిందని వీధివాళ్లు, వీరాస్వామి వినకుండా జోకు వేస్తారు.

ఒకమారు వీరాస్వామి కొడుకు. జానీ పిల్లను దంటుతో చిన్నగా కొట్టాడు. అది "కుయ్"మంటూ వాడిమీదకు పోయింది అంతే! జానీ తన పిల్లమీదపడి నెత్తురు వచ్చేటట్లు కొరికింది! వీరాస్వామి కొడుకును కరుస్తుందేమో అని భయపడిన వాళ్ళకు. జానీ తన పిల్లనే కరిచేటప్పటికి కళ్ళు తిరిగినంతయింది!

పన్నీరు చిలకరించినట్లయింది! ఆకాశం వంక చూస్తే పెద్ద వానే వచ్చేటట్లుంది! అడుగులు వడిగా వేశాను.

"ఏంది సార్! ఒటేల్లో బాగా పొద్దు బోయినట్లుండాదే!"

స్వీపర్ ఎల్లప్ప స్వీపరన్నమాటేగాని. ఆఫీసర్ యింటి దగ్గర. తుడుపు నుండి దేవతార్చనదాకా ఎల్లప్పే చెయ్యాలి! నాకు ఎల్లప్పను చూస్తే. జానీనే గుర్తుకు వస్తున్నది.

యజమాని పిల్లడిని కొరుకుతుందన్న కక్షతో జానీ తన పిల్లను కరిస్తే. యీ ఎల్లప్ప ఆఫీసర్‌గారి పిల్లను నెట్టిందన్న కోపంతో తనపిల్లను కొట్టాడు!

నిన్నగాక మొన్న జరిగిందది.

ఆఫీస్‌లో టీ పార్టీ వుంది. దానికి ఎవరొచ్చినా రాకపోయినా. ఆఫీసర్‌గారి చిన్నకూతురు మనోజా. ఎల్లప్ప కూతురు బుజ్జీ గంట ముందుగా వచ్చారు.

తొడలు కనబడుతున్న నైలెక్స్ గౌనులో సాధనా హేర్ కటింగ్‌తో, సన్నగా పిండి బొమ్మలా వున్న మనోజ కంటె. ఉంగరాల జుట్టుతో. చక్రాల్లాంటి కళ్ళతో బియ్యం గింజల్లాంటి పలువరుసతో. బొద్దుగా. ముద్దుగా వున్న బుజ్జం టేనే నా కిష్టం.

ఆరోజు యిద్దరూ పిట్టగోడమీద. ఎక్కుతూ దిగుతూ ఆడుకొంటున్నారు.

హఠాత్తుగా. పెద్దగా ఏడుపు వినవస్తే అంతా అటు పరుగెత్తాము. మనోజ పిట్టగోడ కవతలపడి. కప్పలాగా నోరు తెరచి ఏడుస్తున్నది. బుజ్జి బిక్కముఖం వేసుకొని పిట్టగోడమీద నిలబడివుంది!

నా వెనకగానే ఆఫీసర్ గారుకూడా వచ్చారు. ఆయన్ని చూడగానే "అది దొబ్బింది! నాన్నా!" అంటూ యింకా గయ్యాళితనంగా ఏడవడం మొదలు పెట్టింది మనోజ.

ఆఫీసర్‌గారు ఉగ్రుడై పోయి, బుజ్జి లేత చెంపమీద యీడ్చి కొట్టాడు. ఆ విసురుకు, బుజ్జికూడా పిట్టగోడ కవతల పడిపోయింది.

కిందపడ్డ బుజ్జిని "సన్నాసి ముండా! సిన్నమ్మను దొబ్బుతావా! ఒల్లు పొగరెక్కిందే నీకు!" అంటూ ఎల్లప్ప కూడా యింకొక్కటి కొట్టి. మనోజ ఒళ్లుదులిపి. ఎత్తుకొని లోపలికి పోయాడు.

ఆ నిమిషాన. ఎల్లప్ప అచ్చం వీరాస్వామి కుక్కలాగే కన్పించాడు నాకు.

కిందపడ్డ బుజ్జిని లేవదీసి. బుజ్జగించి. కాలుకు పాతసీసా రేకు డబ్బా ముక్క ఏదో గుచ్చుకొని రక్తం కారుతూ ఉంటే. తుడిచి రెండు బిస్కట్టులు చేతిలో పెట్టి యింటికి పొమ్మని చెప్పారు.

నిన్న గాక మొన్న జరిగిందది! ఎల్లప్ప అంటే నాకింకా పూర్తిగా కోపం పోలేదు.

అందుకే. ఎల్లప్ప ప్రశ్నకు "ఊ" అని ముక్తసరిగా జవాబిచ్చి. ముందుకు అడుగు వేశాను.

"బుజ్జికి బాగనేదు సార్! జొరం! కాలు వాచిపోయింది సార్! డాకటరుకు సూబిద్దామంటే అయ్యగారింటికాడ పనిలోతీరుబాటు కాలేదు. ఏందో! కోపం మీన పిల్లదాన్ని గొట్టినాను!" అన్నాడు దీనంగా.

బుజ్జికి జ్వరం అంటే. నాకెందుకో భయంవేసింది. చిలుం పట్టిన సీనారేకు డబ్బా కళ్ళముందు కదలాడింది కాలు వాచి జ్వరం అంటే....మనస్సులో ఏదో అజ్ఞాత శంక మెదిలింది!

"ఆఫీసర్‌గారెకాక. నువ్వు కూడా కొట్టేటప్పటికి భయపడి ఉంటుందిలే!" అన్నా. మనస్సులోని కోపాన్ని మాటల్లో వెళ్ళగక్కుతూ.

"పాపిస్టోడిని! పేతులార పిల్లను గొట్టుకొన్నా!" అన్నాడు ఎల్లప్ప గాద్గదికంగా.

చినుకులు పడటం ఎక్కువయింది. అసలే నేను'యిసోన్ఫిలియా' పేషెంటును. వానలో తడిశానంటే యింతే సంగతులు!

"వెళతా ఎల్లప్పా! పెద్ద వాన వచ్చేటట్లుంది." అంటూముందుకుసాగిపోయాను.

* * *

"అయ్యా: అయ్యా!" తలుపు బాదిన చప్పుడు.

నిద్ర మత్తులో కూడా ఎల్లప్ప గొంతు గుర్తించాను. కుక్క పట్టుకొని పీకుతున్నదేమోనని హడావిడిగా లేచి తలుపు తీశాను.

"బుజ్జికి బొత్తిగా బాగాలేదు సార్! కొంచెం వచ్చి సూడండి సార్!" కదిలిస్తే ఏడ్చేటట్లుంది. ఆ గొంతు.

బుజ్జి అంటే నాకిష్టమని. ఎల్లప్పకూ. అతని భార్యకూ బాగా తెలుసు.

ఎల్లప్ప భార్య నాయింట్లో పనిచేస్తుంది. ఆమెతోపాటు బుజ్జికూడా రోజూ వస్తుంది.

"ఊరీ ఊరని ఊరగాయ. వచ్చీరాని మాటలు మహా రుచి" అన్నట్లు. బుజ్జి మాటలు వింటుంటే. నాకు ఆఫీస్‌కుకూడా పోబుద్ధికాదు. దాని ఊహాలోకంలోకి మనలను లాక్కుపోతుందది, బుజ్జి అంటే నాకో విధమైన వ్యామోహం!

## శేషేంద్రజాలం

బ్రహ్మాండమైన
నక్షత్రాల మార్గాలు కూడా వంగుతాయి!
గాయాల్లో నుంచి కారే
పూజనీయత ముందు
కన్నులు వంచుదాముర
ఈ చిన్న దీపం చాలు
ఉన్న కాంతిని పంచుకుందాము
రా......

—శేషేంద్ర

## సుభాషితాలు

సంతోషాన్నిమించిన సౌందర్యసాధనం మరి లేదు." —లేడీ బెస్సింగ్‌టన్

* * *

దెబ్బలాడేందుకు 'సాహసం' లేనివాడూ, పరిగెత్తేందుకు "స్థూలకాయం" అడ్డొచ్చేవాడూ మార్పు కోరడు!

—ఎల్బర్ట్ హుబార్డ్.

* * *

మన ప్రాచీన గ్రామ పంచాయతీలు 'రిపబ్లిక్' పాలనకు చక్కని నిదర్శనాలు!

—కె. ఎన్. కట్జూ

* * *

శిధిలం అయిన మనస్సుకు నిదర్శనం భయం. —వర్జిల్

* * *

తను మనసారా ప్రేమించే స్త్రీని ఏ పురుషుడూ పొగడడు. —ట కెర్మన్.

* * *

దేశానికి ఎక్కువ సేవచేసేవాడే తన పార్టీకి ఎక్కువ సేవ చేస్తాడు.

—రూథర్‌ఫర్డ్

సేకరణ : పి. హెచ్. జానకి

---

వెయ్యి ముల్లుల కంటె ఒక్క నవ్వు విలువైనది. —లాంబ్

* * *

నమ్మకమే బలము చేకూరుస్తుంది. సంశయము క్షీణింపజేస్తుంది. విశ్వాసమే శక్తి.

—ఎఫ్. డబ్లూ. రాబర్ట్‌సన్

* * *

అనుమానించడం అంటే మోసాన్ని ఆహ్వానించడమన్న మాట. —వోల్టేర్

సేకరణ: మేలుమాయి మోహన్‌రెడ్డి

---

బుజ్జంటే యిష్టమే కాని. యీ అర్ధరాత్రి ఏ డాక్టర్ పలుకుతాడబ్బా!

"రండి సార్! మీ రొచ్చి చెబితే. డాకేరు మంచి సూది చెయ్యచ్చు! పిల్లదాన్ని మీరే రచ్చించాల!" బిగపట్టిన ఏడుపుకు కట్ట తెగింది.

నేనూ మనిషినే!

ఎందుకయినా మంచిదని. యిరవై రూపాయలు జేబులో వేసుకొని ఎల్లప్ప వెంట వెళ్ళాను.

బుడ్డిదీపం వెలుతురులో. బుజ్జిని చూస్తేనే తెలిసిపోతున్నది. దానికి బొత్తిగా బాగోలేదని.

ఒంటిమీద స్పృహలేకుండా పడివున్నది బుజ్జి.

"సూడయ్యా! నా బిడ్డకు ఏటయ్యిందో!" అంటూ వలవల ఏడ్చింది ఎల్లప్ప భార్య.

ఈ వేళప్పుడు గవర్నమెంట్ డాక్టర్ దగ్గరకు పోయి లాభం లేదు. మహానుభావుడు. తెల్ల గుర్రం ఎక్కి ఉంటాడు! నెల రోజుల క్రితం యిట్లాగే. అర్ధరాత్రి ఏదో కేస్ వస్తే మత్తులో ఒక దాని బదులు యింకోటి యిచ్చి. పేషెంట్‌ను చంపాడని పుకారు.

కాబట్టి. మా ఊళ్ళో ఉన్న ఏకైక ప్రైవేట్ డాక్టర్ పార్ధసారధిగారి దగ్గరకు పోవాలి. ఆయన అర్జంట్ కేసులకు పగలే వంద రూపాయలకు తక్కువ పలకడని అంటారు! ఇంక యీ అర్ధరాత్రి!

నేనిట్లా మీనం. మేషం లెక్కబెడుతూ ఉంటే. తెల్లారి పోవచ్చు.

బుజ్జిని తీసుకుని. నేను. ఎల్లప్పా డాక్టర్ పార్థసారథిగారి దగ్గరకు పోయాము.

మంచి నిద్రలో ఉండగా లేపినందువల్ల నేమో. డాక్టర్‌గారు చాలా గంభీరంగా ఉన్నారు. బుజ్జిని పరీక్షచేసి. ఒక చీటీమీద ఏదో యింజక్షన్ వ్రాసి. తెమ్మన్నారు.

ఈ అర్ధరాత్రి షాపులుండవని డాక్టర్ గారితో సవినయంగా మనవి చేసాను.

లోపలకుపోయి. రెండు టాబ్లెట్లుతెచ్చి. నా చేతిలోపెట్టి. యిది సీరియస్ కేసనీ. పట్నం ఆస్పత్రికి తీసుకుపోవాలనీ.

పొద్దున్నే ఎనిమిది గంటలకల్లా తన డిస్పెన్సరీకివస్తే పరీక్ష బాగా చేస్తాననీ చెప్పి. నేనిచ్చిన యిరవై రూపాయలూ జేబులో వేసుకొని. లోపలికి వెళ్ళిపోయారు ప్రభువులవారు.

బుజ్జి చేత టాబ్లెట్ మింగించి నేనూ యింటికి పోయాను. చేసేది ఏమీలేక.

* * *

తెల్లవారి ఎల్లప్ప భార్య రాలేదు.

ఏడున్నర కల్లా ఎల్లప్ప యింటికి వెళ్ళాను.

ఎల్లప్ప లేడు.

"అయ్యగారితో సెప్పి సెలవు దీసుకు వత్తానని తెల్లవారకముందే బోయెనయ్యా! పోయి గూడ శానాసేపాయే! ఇంతాలీసమెందుకయిందో!" అంది ఎల్లప్ప భార్య.

బుజ్జి అట్లాగే మగతగా పండుకొని ఉంది. ఒళ్ళు చూశాను. కాలిపోతున్నది!

ఎల్లప్పకోసం కాచుకొంటే లాభంలేదు.

జట్కాలో బుజ్జిని తీసుకొనిపోయి పార్ధసారథి గారికి మళ్ళీ చూపించాను.

"చాలా సీరియస్‌గా ఉంది. టెటనస్ (గుర్రంవాతం)లాగా ఉంది. ముందు యీ యింజక్షన్లు కొనుక్కురండి" అంటూ కాగితంమీద ఏదో వ్రాసిచ్చారు.

నిజంగా మానవత్వం ఉన్న డాక్టర్! డబ్బు యిస్తేగాని మందివ్వనన లేదు!

"బిడ్డ కేమీ భయ్యం లేదుగదయ్యా!" ఎల్లప్ప భార్య ఆత్రంగా అడుగుతున్నది.

ఏం చెప్పను!

"కంగారుపడకు. ఇక్కడే వుండు. ఈ యింజక్షన్లు తెస్తా. జాగ్రత్త." అంటూ బజారుకు పోయాను.

బుజ్జికి యింజక్షన్ చేసే టప్పటికి తొమ్మిది దాటింది.

"డాక్టర్‌గారూ! పాపను పెద్దాసుపత్రికి తీసుకుపోవాలా" అని అడిగాను. రాత్రి ఆయన మాట గుర్తు వుంచుకొని.

"వెళ్ళచ్చు. కానీ పెద్దగా లాభం లేకపోవచ్చు." అంటూ ఎక్కడికో వెళ్ళాడు డాక్టర్.

భగవంతుడిమీద భారంవేసి. బుజ్జిని పట్నం హాస్పటల్లో చేర్పించాలనే నిర్ణయించుకున్నాను.

"నీవు యిక్కడే వుండు. ఆఫీసర్‌ని సెలవు యిమ్మని అడిగి వస్తా!" అని ఎల్లప్ప భార్యతో చెప్పి హడావిడిగా ఆఫీస్‌కు పరుగెత్తాను.

ఆఫీసలో ఆఫీసర్‌గారు లేరు.

వాళ్ళ రెండో అబ్బాయికి రాత్రి కలరాలాగా వచ్చిందనీ. తెల్లవారి ఏడుగంటలకు వారి కుటుంబాన్నీ. ఎల్లప్పనూ కూడా వెంటపెట్టుకొని పట్నం ఆస్పత్రికి పోయారనీ తెలిసింది.

"తన కూతురికి కూడా బాగలేదంటూ దొంగ యేడుపులేడ్చాడండీ వెధవ! రానంటే రానని చెబుతాడు. ధైర్యంగా. నేనక్కడే వున్నానులెండి! ఈ ఆఫీసర్ గాబట్టి సరిపోయింది. ఇంకోరైతే. తన్ని యింటికి పంపించి ఉండురు. గాడిద

కొడుకుని !" ఆఫీసర్‌గారి దయాగుణాన్ని మెచ్చుకొని ఎల్లప్పను తిట్టాడు హెడ్‌క్లర్క్.

సెలవు చీటీ ఆయనకిచ్చి. పార్థసారథి గారి డిస్పెన్సరీ కొచ్చాను.

బుజ్జిమీద ముసిరే యీగలను తోలుతూ కూర్చున్నది. ఎల్లప్ప భార్య.

నన్ను చూడగానే "పొద్దుననంగా బోయే. వీళ్ళ అయ్య యాడకు బోయినాడయ్యా! పిల్ల అట్టాగే పడి ఉండాది!" అంది ఎల్లప్ప భార్య రుద్ధ కంఠంతో.

జవాబు చెప్పలేకపోయాను.

"సూడయ్యా! బుజ్జి మొహం ఎట్టాగో ఉండాది!" అంది ఎల్లప్ప భార్య. బుజ్జిని చూస్తూ.

బుజ్జి ముఖం చూస్తూ ఉంటే. నాకూ అనుమానంగానే ఉంది. ఒంటి మీద చెయ్యి వేసి చూశాను. నూట నాలుగు డిగ్రీల జ్వరమూ ఎక్కడకి పోయిందో. ఒళ్ళు చల్లగా ఉంది !

గాభరాగా డాక్టర్ దగ్గరికి పోయా.

ఆయన లేడు. ఇంకో పేషెంటును చూడటానికి వెళ్ళాడు.

నిస్సహాయంగా బుజ్జి దగ్గరకు వచ్చాను.

ఎల్లప్ప భార్య వంక చూశాను. ఆత్రంగా నన్నే చూస్తున్నది.

బుజ్జి కంటి పాపమీద వేలు పెట్టాను. కనుగ్రుడ్డు కదపలేదు.




బుజ్జికి యింక కాపలా అనవసరం! డాక్టర్ అంతకంటే అనవసరం!

బుజ్జిమీదే ప్రాణాలు పెట్టుకొని బతుకుతున్న వీళ్ళకు యీ సంగతి నేను చెప్పలేను!

నెమ్మదిగా బయటకు వచ్చి. బజారు వైపు పోబోయాను.

ఎదురుగా ఎల్లప్ప !

నన్ను చూడగానే సంభ్రమంగా దగ్గరికి వచ్చాడు.

"బుజ్జికి ఎట్టా ఉండాది సార్ ? అయ్య కొడుక్కి పెద్దగండం దప్పె సార్ ! పెద్దాసుపత్తిరికి పోయినందుకు బతికె! బుజ్జిని కూడా ఆడికే తీసుకపోతా సార్! ఎంత బతిమిలాడినా యినకపాయె అయ్య! 'ఛప్ యెదవా! కుక్కలాగ యెంటరా!' అని తోలుకపాయె! ఏంది బతుకులు సార్. మావి! కుక్క బతుకులు! కొట్టినా తిట్టినా అట్టనే ఉండాల! బిడ్డకు బాగాలేకపాయినా డూటీ తప్పదు! కాల్లు యేల్లు బడితే. తొందరగ రమ్మని పంపినాడు అయ్య! బుజ్జికింక బయం నేదయ్యా! అయ్యతో సెప్పించి పెద్ద డాకటేరుకాడ మందేయిస్తా! బుజ్జికింక బయ్యం నేదయ్యా!"

నిజంగానే బుజ్జికింక భయంలేదు.

మీ చర్మాన్ని రసాయనిక లోషన్ల కరుకుదనానికి పాలుచేయడం సరియైనది కాదు.

మీ చర్మంతో కొత్త పాయిజ్ హెర్బల్ స్కిన్ లోషన్ కలియనియ్యండి.



ఇది వంటిపైన గల మొటిమలు, పొక్కులు యితర వికారాల నుంచి రక్షణను యిస్తుంది.

అందమైన వళ్ళు ప్రకృతి యిచ్చే వరం. అయితే మరి ఆ చర్మం అలాగే ఉండిపోదుగదా ! మొటిమలు, పొక్కులూ రావడం మొదలెడతాయి మరి. అందమైన చర్మం కాస్తా పాడై పోతుందిక. కరుకైన రసాయనాల ఆధారంగా తయారైన ఉత్పాదనల వల్ల మరింత ఎక్కువగా నష్టం కలగవచ్చు.

అదృష్టవశాత్తు, యిప్పుడిక మీ చర్మపు రక్షణ సంరక్షణ వీటికోసం సురక్షితమైన ఉపాయం ఒకటి వుంది. పాయిజ్ హెర్బల్ స్కిన్ లోషన్. దీని ప్రాకృతికమైన ఆయుర్వేద తత్వాలతో యిది మీ చర్మానికి ఏరకమైన నష్టాన్నీ కలిగించకుండానే, మొటిమలు, పొక్కులు, యితర వికారాలనూ పోగొడుతుంది. మీ చర్మాన్ని మీక్కావలసినట్టుగా ఉంచుతుంది.

పాయిజ్ హెర్బల్ స్కిన్ లోషన్—
మీ చర్మానికి దీని అవసరం వుంది
ప్రతి రోజూ.

పాయిజ్
హెర్బల్ స్కిన్ లోషన్.
ప్రత్యేకమైన, ఆయుర్వేదపు ఉత్పాదన




మార్కెట్ చేసేవారు : రాలీస్ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి 400 001.

ULKA RPH 1 85 TEL